
ఇందిరమ్మకాలనీలో బతుకమ్మలతో భారీ ర్యాలీగా వెళ్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ మానస, నేతలు


బస్సులో నినదిస్తున్న మహిళ లు ,నేతలు


సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు డప్పులతో తరలివెళ్తున్న కళాకారులు

# దారులన్నీ సీఎం సభకే..

**● ప్రజా ఆశీర్వాద సభకు తరలిన జిల్లా ప్రజలు ● ప్రత్యేక వాహనాల్లో స్వచ్ఛందంగా హాజరు ● గులాబీమయమైన కార్మికక్షేత్రం**


జిల్లా కేంద్రంలోని సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివస్తున్న ప్రజలు

*సిరిసిల్ల పట్టణంలోని మొదటి బైపాస్‌రోడ్డులో మంగళవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివెళ్లారు. బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహనాల ర్యాలీలతో ప్రతి ఊరూ నుంచి స్వచ్ఛందంగా బయలుదేరారు. జై కేసీఆర్.. జై కేటీఆర్.. అంటూ నినదిస్తూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే ప్రతీ వాహనం సీఎం కేసీఆర్ సభకే వెళ్లడంతో కార్మిక క్షేత్రం గులాబీమయమైంది.*

*– గంభీరావుపేట/ఎల్లారెడ్డిపేట/ముస్తాబాద్/వీర్నపల్లి/కోనరావుపేట/వేములవాడ రూరల్/సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 17*

● గంభీరావుపేట మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఆధ్వర్యంలో 125 ఆర్టీసీ బస్సులు, 110ఆటోలు, 70ప్రైవేట్ వాహనాల్లో పార్టీ శ్రేణులు, అన్నివర్గాల ప్రజలు సీఎం సభకు తరలివెళ్లారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు పటాకులు కాల్చి, స్వయాన ఆటో నడపుతూ ర్యాలీ ద్వారా సభకు చేరుకున్నారు.

● ముస్తాబాద్ మండలం కేంద్రంతోపాటు పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అన్నివర్గాల ప్రజలు ప్రత్యేక వాహనాల్లో సుమారు 13వేల మంది తరలివెళ్లారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, ఆర్‌బీఎస్ కన్వీనర్ కల్వకుంట్ల గోపాల్‌రావులు, సిగింల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు, సీనియర్ నేత శ్రీనివాస్‌రావు, పలువురు నాయకులు పెద్దఎత్తున జనసమీ కరణ చేపట్టారు.

● ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు పలు గ్రామాలకు సోమవారం ఉదయం నుంచే బస్సులు చేరుకోవడంతో సందడి నెలకొన్నది. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభకు బయలుదేరారు.

● వీర్నపల్లి మండలం నుంచి జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ ఎడ్ల సాగర్, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి నాయకులు సీఎం సభకు తరలివెళ్లారు. మండల కేంద్రంలో వాహనాల ర్యాలీని వారు ప్రారంభించారు.

● కోనరావుపేట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. జై కేసీఆర్, జై కేటీఆర్, జై చల్మెడ అంటూ.. నినదిస్తూ సభ ప్రాంగణానికి సుమారు 1500మంది బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో వెళ్లారు.

● జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊరడి ప్రవీణ్, గొస్కుల రవి ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలం నుంచి సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాదసభకు బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. వేములవాడ, వేములవాడ రూరల్ మండలం నుంచి బైక్‌లపై భారీ ర్యాలీగా తరలి వెళ్లారు.

● తంగళ్లపల్లి మండలం నుంచి ప్రజలు భారీగా తరలివెళ్లారు. 30 గ్రామాల్లోంచి సుమారు 15 వేల మంది తరలివెళ్లారు. 153 బస్సులలో జోరుగా..హుషారుగా సభకు నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. ఇందిరమ్మ కాలనీలో 800 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ బైరి శ్రీవాణి –రమేశ్ దంపతుల ఆధ్వర్యంలో బతుకమ్మలు, బోనాలతో మహిళలు ర్యాలీ తీశారు.



ప్రజా ఆశీర్వాద సభలో పాడుతున్న సింగర్ మధుప్రియ


ప్రజా ఆశీర్వాద సభకు తరలివస్తున్న కళాకారులు


బస్సులో తరలివెళ్తూ నినదిస్తున్న మంత్రి కేటీఆర్ దత్తత గ్రామం రామన్నపల్లె గ్రామస్తులు


ప్రజా ఆశీర్వాద సభ కోసం వచ్చిన వాహనాలతో నిండిపోయిన పార్కింగ్ స్థలం


ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివెళ్తున్న మహిళలు



జిల్లా కేంద్రంలోని మొదటి బైపాస్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివస్తున్న మహిళలు, యువకులు


బద్దెనపల్లిలో నినదిస్తూ సభకు తరలివెళ్తున్న నేతలు, గ్రామస్తులు